# వెలసిన నీడల్లు

ఎమ్. ఆర్. ప్రసాద్

భోజనం ముగించి హోటల్లోంచి బయటికి వచ్చాను. హోటలు ముఖద్వారానికి ఇరుపక్కలా పూలతీగలు అందంగా పెరిగి తోరణాలా అమరి వున్నాయి. పూగుత్తులు వేలాడుతూ కమ్మని వాసన వేస్తోంది. రెండు [illegible]లు తుంచి వాసన చూశాను.

హాయిగా వుంది మల్లెల వాసన.

ఆ మాటే అన్నాను పైకి.

వక్కపొడి నోట్లో వేసుకొని సిగరెట్ ముట్టిస్తున్న శ్రీను నవ్వాడు. "మల్లెలు కావు బ్రదర్. అవి జాజులు" అన్నాడు.

నవ్వొచ్చింది నాకు. నిజమే. ఈ పొరబాటు తరచూ చేస్తుంటాను. మల్లెలకీ జాజులకే కాదు. సంపెంగలకీ సన్నజాజులకీ కూడ భేదం తెలీదు నాకు. అదే నేను జీవితంలో కూడ చేసిన పొరబాటు.

ఇద్దరం రోడ్డుమీదికి వచ్చాము. ఆకాశంలో చంద్రుడు స్వచ్ఛంగా ప్రకాశిస్తున్నాడు. శ్రీను బూటు టకటక శబ్దం స్పష్టంగా వినబడుతోంది.

"రేపటి నుంచి ఈ హోటలు భోజనం అవస్థ నీకు తప్పిపోతుందనుకొంటాను?" అన్నాడు శ్రీను.

తబ్బిబ్బైపోయాను.

"ఉదయం వస్తుందేమిటి రాధ వదిన?"

రాధ వదిన!

నా భార్య అనూరాధ!

నేను సన్నజాజిగా పొరబడ్డ సంపెంగ!

"కాదు. ఇవాళ తొమ్మిదిగంటలకి" అన్నాను.

"మరి స్టేషనుకి వెళ్ళవా?"

"ఎందుకు వెళ్ళనా? ఈ పాటికి కారు సర్వీసింగ్ అయి ఇంటికి వచ్చి వుంటుంది. దాన్ని తీసుకవెళ్ళాలి స్టేషనుకి. ఇంకా టైం వుందిగా."

శ్రీను మాట్లాడకుండా నడవసాగాడు. వీధి చివరి దాకా వచ్చాము.

'వస్తానోయ్' అన్నాడు శ్రీను.

"అలానే. మరి నీ కెప్పటి దాక యీ అవస్థ?" అన్నాను నవ్వుతూ. శ్రీను కూడ నవ్వాడు. "శాంతి కూడ రేపో ఎల్లుండో వస్తుంది. ఎక్కువరోజులు ఒకరొకరు వదలి వుండలేం వీలాగ!" అన్నాడు.

నా హృదయం బాధగా మూల్గింది.

అవును. రాధ వెళ్ళి నాలుగు నెలలవుతోందిగా మరి!

శ్రీనుని వదలి ముందుకు సాగిపోయాను. ఎందుకో ఆకాశంలోని చంద్రుడు అంత హాయి నివ్వటంలేదు. చేతిలోని జాజులని రోడ్డు మీద విసరేశాను. ఆవరణ దాటి బంగళా ముఖద్వారం కేసి నడవసాగాను.. ఇల్లంతా బోసిపోయి వుంది. రాధ లేకపోతే ఇల్లంతా బోసిపోయి వుంటుంది. ఆమె వున్నా ఆమె ప్రవర్తన వల్ల నా హృదయం వెలవెలా బోతుంది.

బంగళాలోకి వెళ్ళకుండా లాన్‌లో పచార్లు చేస్తూ, సిగరెట్ ముట్టించాను. ఎర్రని నిప్పు ముద్ద సిగరెట్‌ని మింగుతూ నిశ్శబ్దంగా ముందుకు సాగిపోతోంది. బాధగా పొగలని వగరుస్తోంది సిగరెట్!

అగ్గిలాంటి రాధ మౌనం!—ఏది ఉత్తరాలకీ ఒక వారమయినా సమాధానం యివ్వని ఆమె మౌనం నా హృదయాన్ని కాల్చేస్తోంది. సమాధానం ఎందుకు యిస్తుంది? ఇవ్వదు. ఉత్తరాలు వ్రాస్తే తన గొప్పతనమంతా తరిగిపోదూ?

డ్రైవరు వచ్చాడు. కారుసిద్ధంచేయమని చెప్పాను. తను రానా అనిఅడిగాడు.. అక్కర్లేదు, బజారుకి వెళ్ళి కాసిన్నిపళ్ళు, పాలు పట్టుమన్నాను. సరేనని వెళ్ళిపోయాడు. బంగళాలోకి నడిచాను.

రంగయ్య ఎదురొచ్చాడు.

"అమ్మగారి గది శుభ్రం చేశావా"

"చేశానండి"

"లైబ్రరీ?"

"అంతా శుభ్రం చేశానండి"

మళ్ళీ బయటికి నడిచాను. నాలుగు సిగరెట్లు అయ్యాయి అరగంటలో. ఆలోచిస్తూ కారులో కూర్చొని కారును కదలాను. స్టేషన్ చేరేటప్పటికే రైలు వచ్చి వుంది. ప్రక్కనరెండు సూట్‌కేసులు, పళ్ళబుట్ట, మరేవో సామానులతో విసుగ్గా నుంచొని వుంది రాధ.

అందమైన నా అనూరాధ!

"రాధా వచ్చావా"

రాధ కళ్ళు నావైపు తిరిగాయి.

కళ్ళతోనే మాట్లాడించాను. ఎలా వున్నావు అన్నాను. ఎన్నిరోజులు అన్నాను.

"వచ్చేశావా రాధా" అన్నానుకళ్ళతోనే

"అరగంటనుంచి కాచుక్కూచోవాల్సి వచ్చింది ప్లాట్‌ఫారంమీద" అంది రాధ చిరాగ్గా.

"సారీ రాధా. ఇండియాలో రైళ్ళు సకాలానికి వస్తాయని తెలీదు" అన్నాను!

"బాగుంది విట్టు! నడవండి .....అబ్బబ్బ ఆ డ్రైవర్‌వెధవ రాలేదూ?....... "మాట్లాడుతూనే స్టేషన్ బయటికి నడిచింది రాధ.

పోర్టర్ సామానులన్నీ కారులోకి చేరవేశాడు.

"ముందు సీటులో కూర్చో రాధా"అన్నాను

"ఎక్కడ కూర్చుంటేం ఏమిటి?" స్వగతంలా మాట్లాడుతూ వచ్చి కారు ముందు సీట్లో కూర్చుంది రాధ

కారుస్టార్టు చేశాను.

"ఎలావుంది రాధా నీ ట్రిప్?"

"సరదాగావుంది. ఆగాలి, ఆవాతావరణం ఆ థ్రిల్ కావాలనుకొన్నా దొరకవు పట్నవాసాల్లో. ఇంకా నాలుగు రోజులుండా లనిపించింది మాలతితో పాటే. వీరేమో బెంగెట్టుకొన్న పసిపాపలా రోజుకో ఉత్తరం వ్రాస్తుంటం!" అంది.

"నిజంగా బెంగపెట్టు కొన్నానురాధా" ఆమెకళ్ళలోకి చూస్తూ అన్నాను. నా హృదయంలోని భావమది. అంతకంటే బాగా చెప్పలేక పోయాను.

"ఆ సోదురూ! నాలుగు నెలల్లో ఇక్కడేదో మునిగిపోయినట్లు" అంది రాధ తేలిగ్గా.

కాసేపు ఇద్దరిమధ్యమౌనం అలుముకొంది. కారుకిటికీలోంచి వీస్తున్నగాలిచెరళ్ళు రాధముంగురులని అలవోకగా కదలిస్తున్నాయి. వాటినిసర్దుకోటానికి విఫలప్రయత్నం చేస్తోందిరాధ. విసుగ్గావున్నా ఆమెమొహం ఎంతో ఆకర్షణీయంగా వుంది.

రాధభుజంపై చెయ్యివేశాను.

"అబ్బా..... చిరాగ్గావుంది" అంటూ అతిసున్నితంగా నాచేతిని తొలగించింది.

దృష్టి రోడ్డుమీదికి సారించాను.

"ఉత్తరాలు వ్రాయలేదు. ఏందుచేత రాధా?"

"అసలు తీరికలేదు. అయినా ఏం వ్రాయమంటారు చెప్పండి?" అంది. అదోలా చూశాను.

"ఏమోబాబూ! నాకసలు ఉత్తరాలు వ్రాయటమే అలవాటు లేదు........"

అవును.

అలవాటులేనిదే ఉత్తరాలు ఎలా వ్రాయగలదు? మెడలో స్టయిల్‌గా స్టెత స్కోప్ తగిలించుకొని రోగులని పరిశీలిస్తూ తనమెడికల్ డిగ్రీని సద్వినియోగం చేసుకో గలదు. మహిళామండలిలో గంటల తరబడి ఉపన్యాసాలివ్వగలదు.

భర్తకు ఉత్తరాలు వ్రాయలేదు!

ఊహూ! రాధ మారదు! మాలతితో నాలుగు నెలలున్నంత మాత్రాన ఎందుకు మారుతుంది? మారుతుందనినేనెందుకనుకోవాలి?

కారుని ఆవరణలోనికి మళ్ళించాను. బంగళా లోపలికి నడిచాము. రాధస్నానం చేసి వచ్చింది. డాబామీద పక్కలు వేయమని చెప్పాను రంగయ్యకి.

"డాబామీద ఎందుకు?" అందిరాధ.

"బాగుంటుంది రాధా— వెన్నెల" అన్నాను.

"ఓ! కవిహృదయం" అంటూ నవ్వింది.

డాబాపై పక్కమీద కూర్చొని ఆపిలు తింటోంది రాధ. ఆకాశంలోని చంద్రుడిని చూస్తూ కబురు చెబుతున్నానునేను.

శ్రీను, శాంతి సంగతి చెప్పాను.

రాధ నవ్వింది "పూర్ శాంతి! ఎప్పుడూ ఒకటే లోకం. అలాంటి వారి జీవితంలో థ్రిల్ వుండదు. కావాలనుకొన్నా దొరకదు." అంది.

ఈ "థ్రిల్" అనే పదాన్ని రాధ చాలా మార్లు ఉపయోగిస్తుంది. ఆ థ్రిల్ ఏమిటో నాకు ఎంత ఆలోచించినా అర్థం కాదు. ఒకసారిఅడిగాను కూడా. నవ్వేసి ఊరుకొంది. మరోమాటు అడిగితే మీకు అర్థంకాదు పొమ్మంది. బహుశా ఆంగ్ల నవలల ప్రాబల్యం కావచ్చు.

"ఇక తినలేను బాబు" అంటూఆపిల్ ముక్కని ప్రక్కకి తోసేసి రజాయి కప్పుకొంది రాధ.

నేను మా ఆఫీసు సంగతులు చెప్తాను. తనులేకపోతే నేనుఎలా బాధ పడానో చెప్తాను.

ఊకొడుతోంది రాధ అస్పష్టంగా.

నేను మాట్లాడుతున్నాను.

రాధ 'ఊ' లు ఆగిపోయాయి—

నిద్రపోయి చాలా సేపయి నట్లుంది!

* * *

"అరే బోలెడు పెర్రీమేసన్లు కొన్నట్లున్నారే" అందిరాధ ఉదయాన్నే బల్లమీదున్న స్టాన్లీగార్డెనర్ నవలలుచూస్తూ.

ఒకనిముషం నిలుచుండి పోయాను. నాలో నిగ్రహించుకొనేశక్తి లేకపోయింది.

"నీకువచ్చినంతబాగా నాకు ఆంగ్లంరాదు లే రాధా" అన్నానువ్యంగంగా. రాధమొహంలో మార్పులేదు. "ఆంగ్లం విషయంకాదు నేనంటున్నది. ఆ పుస్తకంలో బోలెడుమెడికల్ టర్ములుంటాయని........"



"నువ్వేం పుస్తకాలు తెచ్చావురాధా?" మాట్లాడుతూ వెళ్ళి ఆమె తెచ్చిన పుస్తకాలసంచి తెరిచాను.

"మీకు అర్థంకావు లెండి" అందిరాధ.

ఎవరో చెంపకాయచెళ్ళున చరచినట్లయింది!

గుండెల్లో బాకు దూర్చినట్లయింది!

చేతిలోని పుస్తకాల వలానే పట్టుకొని చేతిలోని పుస్తకం వంకచూశాను.

"దిసెకెండ్ సెక్స్" — పాకెట్‌సైజు పుస్తకం. సామాన్యులకి అర్థంకావటావి! వ్రాసినదే.

ఆమాటే అన్నాను.

"నాఉద్దేశ్యం అదికాదు. మీకు అలాంటి పుస్తకాలంటే ఆసక్తి తక్కువని! మీ కోసం......."రాధనడుస్తూ వెళ్ళి సూట్

కేన్ లోంచి రెండు ఆంగ్ల నవలలు ; ఒక తెలుగు నవల, ఓ డైరీ, క్రొత్త కలం తీసినాకు అందించింది.

ఆనవల నా అభిమాన రచయితలవే.

డైరీ నిజంగా బాగుంది.

కలం ముద్దొస్తోంది.

—అయినా నామనసు శాంతపడలేదు. రాధ ఏమీ పట్టనట్టు బట్టలు సర్దు తోంది.

“థ్యాంక్స్” అని బయటికి నడచాను.

మధ్యాహ్నం రాధ మ్యాట్నీకి వెళ్లటానికి సిద్ధమవుతోంది. మహిళామండలి ప్రెసి

# వెగసిన నీడలు

డెంట్ కి ఫోనుచేసింది. అంటేనాకు ఆహ్వానం లేదన్నమాట.

హార్డీనవల “ఫార్ ఫ్రం ది మ్యాడింగ్ క్రౌడ్” మరోమాటు చదువుతూ కూర్చున్నాను.

‘బెర్సాషిబా’ వ్యక్తిత్వం ఎన్నిమాట్లు చదివినా అర్థంకాదు నాకు రాధ ప్రవర్తనలా.

చకచకా టాయిలెట్ ముగించింది రాధ. జోళ్లు తొడుక్కుంటూ అంది “వస్తారా?” అని.

ఏదో రావు బంధువునో పిలుస్తున్న ట్టుందా పిలుపు.

నిర్లిప్తంగా నవ్వాను “మీ ప్రెసిడెంట్ వుందిగా.........”

“నాకు తెలుసు!—నాస్నేహితురాళ్లు ఎవ రున్నా మీరు రారని” వేగంగా అటునుంచి వెళ్లిపోయింది.

కాసేపటిలో ఆవరణలో కారుస్టార్టయిన శబ్దం వినవచ్చింది. నిర్జీవంగాచూస్తూ కూర్చున్నాను. టేబిలుమీద రాధ యిచ్చిన డైరీ కలం వున్నాయి. డైరీ తెరచి వ్రాశాను.

“రాధ నాకు అర్థంకాదు”— అని.

అయిదింటిదాకా అలానే కూర్చుండి పోయాను. విసుగెత్తింది. మనసు బాగాలేదు. రాధ, వాళ్లందరితో టిఫిన్లూ, కాఫీలు ముగించుకొని వచ్చేటప్పటికి ఏడుదాటు తుంది. బట్టలు మార్చుకొని బీచికి బయలు దేరాను..

బీచిలో శాంతి కూర్చునివుంది. శాంతి దేవతలా! శ్రీను దూరంగా చిన్నబ్బాయిని తీసుకువెళ్ళి అయిస్ ఫ్రూట్ కొనిపెడు తున్నాడు. దగ్గరకు నడిచాను.

చిన్నగా నవ్వింది శాంతి నన్ను చూసి.

“ఎప్పుడువచ్చావు?”అన్నాను

“మధ్యాహ్నం” అంది శాంతి

మధ్యాహ్నం వచ్చి విశ్రాంతికూడా తీసుకోకుండా భర్తతోపాటే బీచికి వచ్చిం దన్నమాట అప్పుడే. ఆమాటే అన్నాను శాంతితో.

“ఇంతకంటే విశ్రాంతి ఏమిటి?” అంది.

నవ్వి ప్రక్కన కూర్చున్నాను.

శ్రీను దూరంగా చిన్నబ్బాయిని నీళ్ల దగ్గిరకు తీసుకవెడుతూ అలలు దగ్గరగా వచ్చినపుడు వెనక్కి పరుగిడి వస్తున్నాడు.

ఆదృశ్యం చూస్తున్న శాంతి కళ్లు ఆనందంతో మెరసిపోతున్నాయి.

“ఒక్కడివే వచ్చావేం?— రాధ వచ్చిం దటగా?”

“తెలిసే అడుగు తున్నావా శాంతీ?” శాంతి నావైపు చూసింది. ఆమెకళ్లలో సానుభూతి నిండుకొనివుంది “నిన్ను బాధ పెట్టాలని కాదు రామం— ఇంకా రాధ మారలేదా?”

పేలవంగా నవ్వాను.

“ఎక్కడికి వెళ్ళింది?”

(45 వ పేజీ చూడండి)



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయులేదీ, వేళవివరములున్నూ, మీసరియైన చిరునామాన్నూ, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగంవిషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1 25 పై. లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI (A. W. P.)
Post Box No. 86, JULLUNDUR CITY.

అశోకా రాయల్ టాల్కం పౌడరు మరియు అశోకా స్నో




ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

పూర్తికోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు వెల రు 11/- సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు [illegible] ప్రతిచోట దొరుకును



దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును 2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించవు

MFRS SEENU & CO., MADRAS-21

స్టాకిస్టులు. సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు, రాంగోపాల్ వీధి, విజయవాడ 1.

చెప్పాను.

శాంతి మౌనంగా కూర్చుండిపోయింది. ఆమెను చూస్తుంటే నామనసుకెందుకో అపరిమితమైన శాంతి లభిస్తుంది. ఒకప్పుడు నాకు శాంతి అంటే అపరిమితమైన ప్రేమవుండేది. దైవం దయదల్చి వుంటే ఆమెనే వివాహమాడే వాడిని. కానీ విధికృతం— కాదు స్వయంకృతం! నాలోని భావన నేనాడూ నేనామె ముందు ధైర్యంగా వుంచలేక పోయాను. నాపిరికితనం నాకు తగిన శిక్ష విధించింది. ఏదో పోగొట్టుకొన్న వాడిలా నాలుగు సంవత్సరాలు బాధపడ్డాను. తరువాత రాధతో పరిచయం. మా ఇద్దరి వివాహం జరిగింది.

ఆలోచిస్తూ కూర్చున్నాను.

నాలో రేగుతున్న యీబాధ శాంతి, మాలతులకు మాత్రం తెలుసు. శ్రీనుకు కూడ చెప్పలేదు నేను.

"మీ జీవితాల్లో థ్రిల్ లేదట శాంతీ. కావాలను కొన్నారాదట" అన్నాను.

"ఎవరన్నారు—రాధేనా?"

తలూపాను.

శాంతి నవ్వింది" రాధ వూహాలోకంలో జీవిస్తోంది రామం. నవలలు చదివి, సినిమాలు చూసి జీవితాన్ని అత్యున్నతంగా వూహించుకొంది. పెళ్ళయిన రెండు సంవత్సరాల్లో ఆ క్రొత్తదనం పోయి వాస్తవికతను ఎదుర్కొని నిరుత్సాహం చెందుతోంది. ఆ నిరుత్సాం లోంచి తేరుకొని వాస్తవికతను ఎదుర్కోటానికి అలవడటం ఇష్టంలేక క్లబ్ లూ,పార్టీలూ లాంటి కాల్పనిక జగత్తును తనచుట్టూ సృష్టించుకొని, వాటిల్లో ఆమె చెప్పే ఆ 'థ్రిల్'ని వెతుక్కుంటోంది. బహుశా ఆకాల్పనిక, వాస్తవికతల మధ్య పోరాటమే ఆమె నిన్ను నిర్లక్ష్యపరచటానికి కారణం కావచ్చు. నాఉద్దేశ్యంలో ఆమె నిన్ను న్యూన పరుస్తున్నట్లు ఆమెకే తెలీదని..."

"నువ్వు చెప్పే మొదటి విషయం నిజంకావచ్చు శాంతీ కాని నన్ను తను నిర్లక్ష్య పరుస్తున్నట్లు తెలీదంటే ఒప్పుకోను. ఒకమాటు స్పష్టంగా చెప్పాను. మన్నితంగా తెలియ జేశాను. కళ్ళుపెద్దవి చేసి అమాయకంగా 'అలానా?' అంటుంది కాని ప్రవర్తనలో మార్పురాదు. అసలు నాలోనే ఏదోలోపం వుందేమోనని అనుమానంగా వుంది..."

# వెగసిన నీడలు

(12వ పేజీ తరువాయి)

శాంతి వింటూ కూర్చుంది.

నాహృదయంలోని బాధనంతా వెళ్ళగ్రక్కాను. శాంతి వూకొడుతోంది. ఏం చెప్ప గలదు ఆమె మాత్రం?

శీను వచ్చాడు. కబుర్లలో పడ్డాం. చీకటి పడింది.

ఇద్దరూ లేచారు. నేను ఇంకాసేపు అక్కడే కూర్చుంటా నన్నాను. వాళ్ళు అబ్బాయితో 'టాటా' చెప్పించి వెళ్ళి పోయారు. ఆలోచిస్తూ కూర్చుండి పోయాను నేను. నాలో లోపాలేమైనా వున్నాయా అని నిర్దాక్షిణ్యంగా పరిశీలించుకోసాగాను.

లోపాలు లేక పోలేదు.

—ఏమనిషి పూర్తిగా పరిపూర్ణుడు కాడు. కానీ, నాయీ లోపాలు ఒకవేళ రాధని ఇరుకున పెట్టినా క్షమింపరానివి మాత్రం కావు. ఈ ఆత్మ పరీక్ష ఒక సారికాదు పలుమార్లు చేసుకొన్నాను— రాధ నన్ను నిర్లక్ష్య పరచినపుడల్లా. రాధకి అనువుగా నన్ను మలచుకోటానికి నిరంతరం కృషి సల్పుతూనే వున్నాను.

బహుశా అదేనేమో నాపొరబాటు.

—ఇలానే ఆలోచిస్తే నాలో అహం తల ఎత్తుతుంది. రాధకు నేను ఎందులో తీసిపోతాను?

ఆమె అందానికి తగనా?

విద్యలేదా? హోదాలేదా?— సంస్కారం లేదా? సభ్యతలేదా?— కాదు. ఇది ఆలోచించాల్సిన రీతికాదు. ఈ విధంగా సాగించిన ఆలోచనల మధనంలోంచి ఎలాంటి పరిష్కార మార్గమూ గోచరించదు.

అసలు ఆలోచనలో పనికాదు— నిర్మాణాత్మకమైన పనిజరగాలి. ఏమిటది??

—మళ్ళీ బుర్ర శూన్యం.

బీచిలో అందరూ వెళ్ళిపోయారు. సెర్చిలైట్లా బీచిమీద వెన్నెల వెదజల్లి నా ఒంటరితనాన్ని ప్రస్ఫుటంచేస్తున్నాడు శశాంకుడు.

ఎదురుగా అఘాతమైన సముద్రం.

ఒడ్డున ఇసుక రేణువులాంటి నేను.

అవ్వలి దరి చేరటం సాధ్యమా?

ఒంటరితనం చిరాకనిపించింది. ఋషులు, మునులు ఈ ఏకాంతంలో చూసిన ప్రశాంతత ఏమైందో మరి! రాధకూడ డాబామైై పడక కుర్చీలో కూర్చొని ఆలోచిస్తూ వుంటుంది "ఏమైందీ జీవితానికి? ఎక్కడికి పోయింది జీవితంలోని థ్రిల్!" అని.

నుంచొని నడక ప్రారంభించాను.

రాత్రి డైరీలో వ్రాశాను నాబాధంతా.

భోజనం చేశాక నవల చదువుకొంటోంది రాధ.

"ఉదయం క్యాంప్‌కి వెడుతున్నాను రాధా" అన్నాను.

"ఎక్కడికి?"

చెప్పాను.

"ఎన్ని రోజులు?"

"బహుశా వారం రోజులు కావచ్చు"

"ఆరోగ్యం జాగర్త. దోమతెర తీసుక పొండి. మాలతిని అడిగానని చెప్పండి— కలుస్తారుగా?"

"బహుశా—" అన్నాను.

అంతే. ఆతరువాత మాటలు దొరక లేదు. రాధ నవల్లో మొహం దాచుకొంది. దిండులో తలదూర్చి అశ్రుపూరిత నయనాలని రాధనుండి దాచుకొన్నాను నేను.

* * *

అయిదు రోజులు వరుసగా ఆఫీసు పనులలో గడబిడ పడ్డాక ఆరో రోజు తీరిక దొరికింది. మాలతి ఇంటికి బయలు రాను. దే

"ఏమోయ్— మరదీ! తీరిక దొరికిందా?" అంది మాలతి.

"అంటే నేను క్యాంప్‌కి ఇక్కడికి వచ్చినట్లు నీకు ముందే తెలుసునేమిటి?" అన్నాను.

"ఆ!" అంది.

"ఎలా?"

"ఉమన్స్ ఇంట్యూషన్"అంది నవ్వుతూ.

"పోదూ! నీక్కూడా పట్టించిందేమిటి ఆ నవలల పిచ్చి రాధ నాలుగు నెలల్లో!" అన్నాను.

నవ్వి వూరుకొంది.

"అన్నయ్య గారేరీ?"

"పొలానికి వెళ్లారు" అంది.

కబుర్లలో పడ్డాం.

ఉబుసుపోక కబుర్లయ్యాక అసలు విషయంలోకి వచ్చాను.

"ఈసారి నువ్వు ఇంటికి వెళ్ళేటప్పటికి మారివుంటుందిలే రాధ." అంది.

"ఏం? మ్యాజిక్‌లాంటి దేదేనా చేశావా?"

"అదేం లేదురామం. నువ్వు ఒకటి మర్చి పోయావు. నువ్వు చేసిన పొరబాటే

నేనూ చేశాను. ఎంత కరకు హృదయమేనా ఒక మున్నితమైన హింట్‌తో మారి పోగలదన్న విషయం ఇరువురం విస్మరించాం. రాధది కరకు హృదయం కాదు. నిర్లక్ష్య హృదయ ఆమె. ఆమెకు బోధన ద్వారా మనభావాలని తెలియజేయాలని ప్రయత్నించాం.కానీ....."

"నువ్వంటున్న దేమిటి? రాధనిజంగా మారుతుందనే!— జోక్ వేస్తున్నావా?"

"కాదు నిజం" అంది.

"అసంభవం మాలతీ!" అన్నాను.

"అది నీకు—నాకు. శాంతికి కాదు."

శాంతి!?

ఆశ్చర్యం వేసింది నాకు.

"శాంతి రాధని మార్చిందా?"

"స్వయంగా కాదనుకో—నీద్వారా"

"నాద్వారానా?"

"వూ!"

"నాకు అర్థంకావటంలేదు."అన్నాను.

"దీన్ని చూడు. నీకు అర్థమవుతుంది" అంటూ టేబిలు సొరుగు తెరచి ఒక ఉత్తరం తీసి అందిస్తూ "నీకీ ఉత్తరాన్ని చూపటానికి నాకు అనుమతిలేదు. అయినా చూపుతున్నాను."అంది

ఉత్తరం అందుకొన్నాను. అది రాధ వ్రాసిన ఉత్తరం. మాలతి వైపు వోమాటు తలఎత్తి చూసి, ఉత్తరం మీదికి చూపులు పరుగెత్తించాను.

"....మాలతీ ఈ విషయాన్ని ఆయన నాతో చాల సార్లు అన్నారు. కూర్చోబెట్టి బోధించారు. చివరికి నీతో కూడచెప్పారను కొంటాను. నాసాంసారిక విషయాలను గూర్చి నువ్వు తరచి ప్రశ్నలడగటం అందుకే కదూ?

నిజం ఆయన్ని నేను ఇవాళదాకా అర్థంచేసుకోలేదు. ఆయన మనసులోని బాధ ఇవాళకాని నాకు అవగతం కాలేదు. ఇవాల్టి నుంచి — నాలో మార్పువచ్చింది. నువ్వు నమ్మినా, నమ్మక పోయినా నిజం అది.

నువ్వూ, ఆయనా, నాలోపాలని నా కళ్లకి తేవాలను కొన్నపుడు కూర్చోబెట్టి కుర్రాడికి పాఠం చెప్పినట్లు చెప్పారు. నాలోని ఆత్మాభిమానాన్ని తట్టిలేపారు. అహాన్ని వెలికి తీశారు. దాంతోమీమాటలు సరిగ్గా వినలేకపోయాను. విన్నమాటలు అర్థం చేసుకొందుకి ప్రయత్నించలేదన్న విషయం కూడ నిజం.

కాల్పనిక జగత్తులో వూగిసలాడుతున్న వ్యక్తికి— నువ్వు కల్పనలలో కట్టు

# వెగసిన నీడలు

బడి వున్నావని చెప్పిచూడు.

ఆవ్యక్తి అంగీకరించదు.

పైగా నువ్వే పొరబడ్డావని అనిపిస్తుందా వ్యక్తికి. నీవేపో వెలికినవ్వు విసరబడుతుంది. నావిషయంలోనూ అంతేజరిగింది.

మరి ఎలా నేనా విషయాన్ని తెలుసుకొన్నానో, ఎందుకు మారానో తెలుసుకోవాలని నీకు కుతూహలంగా వుంది కదూ? కాని మాలతీ విన్నాక అంత హర్షించవేమో!

ఆయన క్యాంప్‌కి వెళ్లిన ఉదయం ఎందుకో టేబిల్ సొరుగు తెరచాను. నేను ఆయనకి యిచ్చిన డైరీ తెరచివుంది. పెన్ క్యాప్ కూడా వేయకుండా తెరచిన పేజీలమీద పెట్టివుంది.

అదితీసి సరిగావుంచటానికి వాటి మీదికి చేతిని పోనిచ్చాను. ఏదోరకమైన కుతూహలం నాలో రేగింది.

నేను చేస్తున్నది తప్పే—నాలో మథన! సంస్కారానికీ, కుతూహలానికీ పోరాటం.

అప్రయత్నంగా 'శాంతి' అన్న పదం మీదికి నాదృష్టి పడింది. అంతే!

కుతూహలమే జయించింది.

మూడు రోజులుగా ఆయన వ్రాసుకొన్నదంతా చదివాను అరగంటలో!

మళ్లీ చదివాను.

అర్థమైంది ఆయన బాధంతా. ఈ సారి నాకు ఎవరో బోధిస్తున్నట్లు లేదు. వేదనని వెళ్ల బోసుకుంటున్నట్లు లేదు. ప్రార్థనల ద్వారా ఆదేశాల ద్వారా నన్ను మారమని శాశిస్తున్నట్లు లేదు.

జ్ఞానోదయం కలిగిస్తున్నట్లుయింది! శాంతి అందిట నాగురించి" ఆమెకి హోషిక్ లాంటి థ్రిల్‌యివ్వు రామం. ఆ థ్రిల్‌లో థ్రిల్ లేదని ఆమెకి తెలిస్తే వాస్తవిక ప్రపంచాన్ని అర్థంచేసుకోగలదు" అని!

"డిటెక్టివ్ కథల్లో లాగానా?" అని ఆయన నవ్వారట.

పైమాటలే, శాంతి నాఎదురుగా అనివుంటే నాభావనలు ఎలా వుండేవో కాని, చదువుతోంటే తమాషాగా తోచింది. ఆయన సమాధానం చదివాక నవ్వొచ్చింది. కాని అప్పుడే నేను సరియైన ఆలోచనా పథంలో పడ్డాను. నాలుగు నెలలు నీతోపాటు చుట్టుప్రక్కల వూర్లన్నీ చూశాను. చెరువులో ఈతలు కొట్టాం కదూ? అర్ధరాత్రివేళ దూరంగా వున్న పట్టణపు థియేటర్ నుండి నడచి వచ్చాం. మామిడి తోపులు తిరిగాం. కొండలు, గుట్టలు, ఆపురాతన కోటగోడలు, పాడు పడిన దేవాలయాలు—వో—హో నేను థ్రిల్‌గా ఫీలయిన వెన్నోవున్నాయి. శాంతి అన్న మాటలు చదివాక ఆలోచించాను. నిజంగా వాటిల్లోంచి నాకు లభించిన థ్రిల్ ఏమిటని.

నీలా, మావారిలా, శాంతిలా— ఏమీ లేదు అని ఇప్పటికీ అనను నేను.

వుందికాని క్షణికం అని ఇప్పటికి అర్థమైంది నాకు. కవ్‌బాయ్ సినిమాలు చూసినప్పటి థ్రిల్ లాంటిది. సినిమా హాల్లోంచి బయటికి రాగానే వాస్తవికత విసుగెత్తిస్తుంది. ఈ రెండు స్థితులకీ సమన్వయం కుదిరించుకోవాలన్న విషయం తెలియజేసింది శాంతి నాకు.

మా వారు నిజంగా మంచివారు. నా ఈ ప్రవర్తనకి విపరీతార్థాలు తీయలేదు.

ఇదీ మాలతీ జరిగిన కథ.

నేను చేసిన పని హర్షింపదగ్గది కాకపోయినా నేనెప్పుడూ ఇందుకు పశ్చాత్తాప పడను. పైగా యీ తప్పే నా జీవితానికి క్రొత్త చిగురులు తొడగబోతోంది. కాని ఆయనని క్షమార్పణ అడగను మాలతీ. ఎందుకో తెలుసా? నా అహం కొద్దీ కాదు. ఉన్నత స్థానంలో ఆయన హృదయంలో నిలచిన నా ప్రతిమని కేవలం బేలలా క్షమార్పణ చెప్పి క్రిందికి పడదోసుకోను. క్షమార్పణ కాదు కావలసింది. నాలో మార్పు. ఈ విషయం ఆయనకి నువ్వు చెప్పాల్సిన అవసరంలేదు. నిన్ను చూడటానికి వస్తారనుకుంటాను క్యాంప్‌లో తీరిక లభించినపుడు. బావగారికి నా నమస్కారాలు. తొందరగా ఉత్తరం వ్రాస్తావు కదూ?

—నీ రాధ."

ఉత్తరం చదివి కాసేపు అలానే నిలుచుండిపోయాను. నా హృదయం తేలికపడింది. రాధ దగ్గరకు వెళ్లాలని వేగిరపడుతోంది. ఉత్తరం మాలతి కేసి విసరేసి బయటికి దారి తీశాను.

"మరదీ అన్నయ్య వచ్చేదాకా వుండవా?"

"ఇప్పుడు కాదు. మరొకప్పుడు...."

వేగంగా పరిగెత్తాను. సూట్‌కేస్ సర్దాలి. రైలు స్టేషంకి చేరుకోవాలి. నిర్మలమైన రాధ మొహంలోకి చూస్తూ ఆమె మృదు హస్తాలని నా కళ్ల కద్దుకోవాలి.

మరింత వడిగా ముందుకు దూసుక పోయాను!